నేటి దినపత్రిక

18వ వసంతంలోకి

# సూర్య

www.suryaa.com

## ఎన్టీఆర్ - కృష్ణా

ఆదివారం 19 జనవరి 2025

పేజీలు 8


## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

- తెలుగువారు ఎక్కడున్నా సంఘటితం కావాలి
- ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) సేవలు అభినందనీయం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన ఏఏఏ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల
- ఏఏఏ తొలి జాతీయ కన్వెన్షన్‌కు ఆహ్వానం

వివరాలు 2లో





## ప్రజారోగ్యానికి పరిశుభ్రతే..

# మూలాధారం

- ప్లాస్టిక్ రహిత జీవన విధానానికి అలవాటు పడాలి...
- స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలి..
- విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** ప్లాస్టిక్ రహిత జీవన విధానాన్ని అలవాటు చేసుకుని ప్లాస్టక్ ముప్పు నుండి జిల్లాకు విముక్తి కల్పిద్దామని, ప్రజారోగ్యానికి పరిశుభ్రతే మూలకారణం అని స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం- పరిశుభ్రతలో అగ్రగామిగా నిలుపుదామని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, మైలవరం నియోజకవర్గ శాసన సభ్యులు వసంత కృష్ణ ప్రసాద్, గొల్లపూడి పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్ని పచ్చదనం పరిశుభ్రత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిపూర్ణమైన ఆరోగ్యంతో జీవించాలనే లక్ష్యంతో ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించడం జరిగిందని నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా "క్లీన్ స్టార్ట్" పేరుతో కార్యక్రమాన్ని మొదలు పెట్టి ప్రతి రోజు పరిసరాలు పరిశుభ్రతగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు మాస్ క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదలను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. మానవ జీవనానికి ప్లాస్టిక్ వలన ఎంతో ముప్పు ఏర్పాడుతుందన్నారు. ఇటీవల బుడమేరు ముప్పుకు ప్లాస్టిక్ వ్యర్థాలు కొంత మేరకు కారణమయ్యాయన్నారు. జూట్ లేదా గుడ్డతో తయారు మిగతా 2లో

### గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ వద్ద

# నిఘా ఉంచండి

- గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి)లను తక్షణమే తొలగించండి
- అనుమతి లేని ప్రాంతాలలో వ్యర్థాలను వేస్తే కఠిన చర్యలు
- జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాలు రోడ్ల వెంట వ్యర్థా పద్ధార్థాలను వేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఉన్న గార్బేజ్ వనరబుల్ పాయింట్స్‌ను తక్షణమే తొలగించాలని ఆయా ప్రాంతాలలో సిసి కెమెరాలతో పాటు సిబ్బందిని నిఘా ఉంచి వ్యర్థాలను పడవేసే వారిని మిగతా 2లో...

# స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా

## రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందాం

**రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర**

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** ప్రతినెల మూడవ శనివారాన్ని స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దామని రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపునిచ్చారు. మచిలీపట్నం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం స్థానిక 3వ డివిజన్ మాచవరం(జోశ్యుల వారి తోట)లో నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర కార్యక్రమంలో మంత్రి పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ బిసి కళాశాల బాలుర వసతి గృహం వద్ద చీపురు పట్టి పరిశుభ్రం చేశారు. అనంతరం మానవహారంగా ఏర్పడిన వారితో స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, 2



(మొదటిపేజీ తరువాయి)

ప్రజారోగ్యానికి పరిశుభ్రతే..

# మూలాధారం

చేసిన సంచులు వినియోగించాలని, తాగునీటికి రాగి లేదా స్టీల్ బాటిళ్ళను వినియోగించాలని హోటళ్ళలో గాజు-స్టీలు పాత్రలనే వినియోగించినట్లయితే ప్లాస్టిక్‌ను కొంత మేరకు నివారించేందుకు అవకాశం ఉందని ఈ విష యంలో ప్రతి ఒక్కరు ఆలోచన చేయాలని ఎంపి కేశినేని శివనాథ్ చిన్ని కోరారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పరిశుభ్రతే ప్రజల ఆరోగ్యానికి ప్రధాన కారణమన్నారు. భాధ్యత రహిత్యంగా బహిరంగ ప్రదేశాలలో వ్యర్థా లను వేయడం వలన డ్రైనేజ్ కాలువలు మూసుకుపోవడం కారణంగా దుర్గంధంతో పాటు దోమలు ఏర్పడి అంటు రోగాలు ప్రబలుతున్నాయ న్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామ, మండల స్థాయి అధికారులు తొలగించిన చెత్తను డంపింగ్ యార్డ్‌లకు తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఇందుకు అవసరమైన రవాణాకు వాహనాలను దాతల సహకారంతో సమకూర్చుకోవాలన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు చేసి పెద్దమొత్తంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పని ప్రారంభించే ముందు, పని సమయంలోను చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు ప్రాంగణాలలో నిర్వహించాలన్నారు. పరిసరాల పరిశుభ్రత విషయంలో క్రమశిక్షణ పాటించకపోతే భవిషత్‌లో ఇబ్బందులు ఎదుర్కోక తప్పదన్నారు. కాలుష్య రహిత వస్తువులను వినియోగించాలని నిర్దేశించిన ప్రాంతాలలో వ్యర్థాలను పారవేయాలన్నారు. గత ప్రభుత్వం గ్రామ పంచాయతీ నిధులను ఇతర పనులకు వినియోగించి పంచాయ తీలను నిర్వీర్యం చేయడం జరిగిందని ప్రస్తుతం పంచాయతీ నిధులు కేవలం గ్రామ అవసరాలకు మాత్రమే వినియోగించాలని స్పష్టమైన ఆదేశా లు ఇవ్వడం జరిగిందన్నారు. పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా అధికారులు చేస్తున్న కృషికి ప్రజా ప్రతినిధుల సహకారం ఎప్పుడు ఉంటుందని శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ అన్నారు. అనంతరం నేను, నా పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతి రోజు కొంత సమయం కేటాయిస్తానని, నా వంతు కృషిగా స్వచ్ఛత కార్యక్రమాల కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రత ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉంటానని, ఈ రోజు పరిశుభ్రత గురించి నేను వేసే ఈ ముందడుగు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని శుభ్రపరచడంలో సహాయం చేస్తుందని నమ్ముతూ.... ఈ రోజు నుండి నా తోటి వారికి కూడ స్వచ్ఛతపై అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తానని మన ఆంధ్రప్రదేశ్ ను స్వచ్ఛఆంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేటట్లు నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేస్తున్నాను. అంటూ జిల్లా కలెక్టర్ ప్రజలతో ప్రతిజ్ఞా చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారి జి.ఎన్ఎల్ రాఘవన్, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.సుగుణ కుమారి,యంపిడివో బి. విగ్గిన్స్, పంచాయతీ సెక్రటరీ యం. స్వరూప రాణి, పంచాయతీ ప్రత్యేక అధికారి యం ప్రసాద్, స్థానిక నాయకులు, బొమ్మసామి సుబ్బారావు, జంపాల సీతారామయ్య, పద్మ శేఖర్, అక్కల గాంధీ, ధర్మారావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా రాష్ట్రాన్ని తీర్చిదిద్దుకుందాం

స్వచ్ఛమైన వాతావరణం, ఇంటి దగ్గర,పనిచేసే చోట పరిశుభ్రతలతో మన రాష్ట్రాన్ని స్వర్ణ ఆంధ్రగా, స్వచ్ఛ ఆంధ్రగా తీర్చిదిద్దుకుందామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు స్వచ్ఛత వైపు ఒక ముందడుగు గేద్దామన్నారు. ప్రతి పౌరుడు మూడవ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం అన్నారు. గత అక్టోబర్ 2న రాష్ట్ర ముఖ్యమంత్రి మచిలీపట్నం పర్యటనలో స్థానిక డంపింగ్ యార్డ్ ను సందర్శించి, దీనిని సుందర పార్క్ గా తీర్చిదిద్దేందుకు 13 కోట్ల రూపాయలు అందించారన్నారు.ప్రతిరోజు సేకరించే చెత్త రోజుకు సుమారు 90 మెట్రిక్ టన్నుల చెత్తను సెగ్రిగేట్ చేసే వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణ చేస్తున్నదని అన్నారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర ద్వారానే స్వర్ణాంధ్ర సాధ్యమని, ప్రతి ఒక్కరు 3వ శనివారాన్ని స్వచ్ఛ ఆంధ్రగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రముఖ కూటమి నాయకులు బండి రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు. మనందరం బాధ్యతగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవుదామని ప్రతి నియోజకవర్గం, ప్రతి ఇంటిలో కూడా పాటించాలని, మన తరం, రాబోయే తరాలకు ఆరోగ్యవంతమైన సమాజాన్ని అందిద్దాం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోటుమారి బాబాప్రసాద్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములవ్వండి

**తెలుగువారు ఎక్కడున్నా సంఘటితం కావాలి**

**ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) సేవలు అభినందనీయం**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను కలిసిన ఏఏఏ వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాల**

**ఏఏఏ తొలి జాతీయ కన్వెన్షన్ కు ఆహ్వానం**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :**తెలుగువారు ఎక్కడున్నా సంఘటితమవ్వా లని, ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ అమెరికన్ అసోసియేషన్ (ఏఏఏ) వ్యవస్థాపకుడు హరి మోటుపల్లి, జాతీయ అధ్యక్షుడు బాలాజీ వీర్నాలతో కలిసి, ఆ సంస్థ ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రిని శనివారం ఆయన కార్యాలయంలో కలిశారు. అసోసియేషన్ నిర్వహించిన కార్యక్రమాలు, సంస్థ లక్ష్యాల గురించి తెలుసుకున్న పవన్ కళ్యాణ్.. తెలుగు జాతి అభ్యున్నతికి ఏఏఏ అందిస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. తెలుగు వారి ఐక్యత, తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు విస్తృతంగా కృషి చేయాల ని సూచించారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రవాసాంధ్రులను కార్యోన్ముఖులను చేయా లని కోరారు. సొంత ఊళ్లలో మౌలిక వసతుల కల్పనకు సహకారం అందిం చేలా ప్రవాసాంధ్రులను ఉత్తేజితులను చేయాలని పవన్ కళ్యాణ్ అన్నారు. మార్చి 28, 29 తేదీల్లో నిర్వహించనున్న తమ సంస్థ నేషనల్ కన్వెన్షన్ కు హాజరు కావాల్సిందిగా డిప్యూటీ సీఎంను ఏఏఏ నేతలు ఆహ్వానించారు. వారి ఆహ్వానంపై సానుకూలంగా స్పందించిన పవన్ కళ్యాణ్.. ఏఏఏ నిర్వహించే కార్యక్రమాలకు తన సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

# గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ వద్ద నిఘా ఉంచండి

(మొదటిపేజీ తరువాయి)



గుర్తించి జరిమానాలను విధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి సమీపంలోని గొల్లపూడి -జక్కపూడి రోడ్డులో అనాధికార గార్బేజ్ వనరబుల్ పాయింట్స్‌లను పరిశీలించి తక్షణమే వారిని తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి అధిక ప్రాధాన్యతనిచ్చి జిల్లాను కాలుష్య రహితంగా తీర్చిదిదేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా జిల్లా వ్యాప్తంగా అనేక చోట్ల రోడ్ల వెంట అనాధికరంగా వ్యర్థ పద్ధార్ధాలను విడిచి వేయడం వలన వీపరితమైన దుర్గంధంతో పాటు అంటు రోగాలు ఏర్పాడుతున్నాయన్నారు. గ్రామ పంచాయతీ మున్సిపల్ అధికారులు గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ (జివిపి)పై ప్రత్యేక దృష్టి పెట్టి వారం రోజులలోపు వాటిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. తొలగించిన ప్రదేశాల వద్ద సిసికెమెరాలు పంచాయతీ సిబ్బందితో నిఘా ఉంచి ఎవరైతే అనాధి కరంగా వ్యర్థాలను విడిచిపెడుతున్నారో అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశించిన ప్రాంతాలలో మాత్రమే వ్యర్థాపధ్ధార్థాలను విడిచిపెట్టాలని హోటల్ యాజమానులకు వ్యాపారస్తులకు తక్షణమే నోటీసులను అందజేయాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా రోడ్ల వెంట వ్యర్థాపద్ధార్థాల గార్బేజ్ వనరబుల్ పాయింట్స్ గుర్తించి వాటిని తొలగింపుకు గ్రామ పంచాయతీ మున్సిపల్ మండల అభివృద్ధి అధికారులు తహశీల్దార్లు చర్యలు తీసుకోవాలన్నారు. తడి పొడి చెత్తను వేరువేరుగా సేకరించి చెత్తనుండి సంపద తయారి కేంద్రాలకు తరలించాలన్నారు.జిల్లాలో ప్రస్తుతంసంపద తయారి కేంద్రాల నుండి 50 నుండి 80 టన్నుల వర్మి కంపోస్ట తయారీ అవుతుందన్నారు. వర్మి కంపోస్టులు మంచి డిమాండ్ ఉందన్నారు. వర్మి కంపోస్టు కేంద్రాలకు వ్యర్థ పద్దార్థాలను తొలగించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిసరాల పరిశుభ్రతలో ప్రజల ను భాగస్వాములు చేసి బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టేం దుకు చర్యలు తీసుకోవాలన్నారు. క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదల వంటివి తొలగింపు, పరిశాలను శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశా లు, బస్టాప్‌లు, మొదలైన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీయడం కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను శానిటైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి లావణ్య కుమారి, డివిజనల్ పంచాయతీ అధికారి జి.ఎన్ఎల్ రాఘవన్, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.సుగుణ కుమారి,యంపిడివో బి. విగ్గిన్స్, పంచాయతీ సెక్రటరీ యం. స్వరూప రాణి, పంచాయతీ ప్రత్యేక అధికారి యం ప్రసాద్, స్థానిక నాయకులు, బొమ్మసామి సుబ్బారావు, జంపాల సీతారామయ్య, పద్మ శేఖర్, అక్కల గాంధీ, ధర్మారావు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ రావు ను పరామర్శించిన ఎమ్మెల్యే



**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్:** పామర్రు మండలం జమీగొల్వేపల్లి గ్రామానికి చెందిన లింగమనేని సూర్యనారాయణ రావు ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయనను పరామర్శించారు. శనివారం సూర్యనారాయణ రావు గృహానికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుమార్ రాజా తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాలకృష్ణ అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే

**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్:** పామర్రు టౌన్ లో శీలం బాలకృష్ణ మృతి చెందగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆయన పార్థివదేహానికి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇంచార్జ్ తాడిశెట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితురాలికి ఎల్.ఓ.సి అందజేసిన ఎమ్మెల్యే



**జి.కొండూరు (కవులూరు), మేజర్ న్యూస్:** : అనారోగ్య బాధితురాలికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ చేయూతనందించారు. దీనికి సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. జి.కొండూరు మండలంలోని కవులూరు గ్రామానికి చెందిన గుణగంటి దుర్గ బాధపడుతున్నారు. ఈమెకు శస్త్రచికిత్స నిమిత్తం రూ. 35వేలు లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్.ఓ.సి) రూపంలో రాష్ట్రప్రభుత్వం నుంచి మంజూరైంది. గొల్లపూడిలో శాసనసభ్యుని కార్యాలయంలో ఎల్.ఓ.సిని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం బాధితురాలికి అందజేశారు. తెదేపా నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బి.ఎస్.ఆర్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# కోలాహలంగా వేమా పుట్టినరోజు వేడుకలు




**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** ప్రజాదరణ కలిగిన వారు ఎప్పటికీ నాయకుడు లాగానే వెలుగొందుతారని అది కంచికచర్ల వేమా సురేష్ బాబుకి దక్కుతుందని మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు అన్నారు. స్థానిక పట్టణ వైసీపీ అధ్యక్షుడు పంచాయతీ ఉపసర్పంచ్ వేమా సురేష్ బాబు పుట్టినరోజు వేడుకలు కంచికచర్లలో శనివారం కోలాహలంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన మొండితోక మాట్లాడుతూ ప్రజల్లో నుంచి వచ్చిన వారే నాయక నాయకులు అవుతారని దానికి ఉదాహరణ సురేష్ బాబు అని కొనియాడారు.ముందుగా సురేష్ చే మొండితోక కేక్ కట్ చేయించి అతనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

స్నేహితులు, అభిమానులు, శ్రేయోభిలాషులు సురేష్‌ను గజమాలతో సత్కరించారు. బాణాసంచా వెలుగులు సౌండ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో మండలంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలు, సురేష్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్నదాన కార్యక్రమం జరిపారు.

# పల్లగిరిలో వైయస్ఆర్సీపీ కార్యకర్త దారుణ హత్య.



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** మండలంలోని పల్లగిరి గ్రామం ఊరి బయట నిర్మానుస ప్రదేశంలో వైసిపి కార్యకర్త నాగుల్ మీరా హతమార్చారు. మృతదేహాన్ని స్థానిక నాయకులతో కలిసి డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పరిశీలించారు.హంతకులను కఠినంగా శిక్షించాలని నందిగామ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు డిమాండ్ చేశారు.పల్లగిరి గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, కో ఆప్షన్ ఎంపిటీసీ సభ్యుడు షేక్ అల్లిషా అన్న కుమారుడు షేక్ నాగుల్ మీరా ను దారుణంగా హత్య చేసి ఊరు బయట నిర్మానుష ప్రదేశంలో మృతదేహాన్ని పడేశారు.సమాచారం తెలుసుకున్న జగన్మో హన్ రావు గ్రామంలోని సంఘటన ప్రదేశానికి చేరుకొని మృతుడు కుటుంబ సభ్యులను కలిసి హంతకులను కఠినంగా శిక్షించే విధంగా పోరాడుతానని హామీ ఇచ్చారు.తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల నుంచి నియోజకవర్గంలో ఏదో ఒక గ్రామంలో హత్యలు, అత్యాచారాలు దౌర్జన్యాలు, సర్వసదారమైనయని అన్నారు.పోలీసు వ్యవస్థ పూర్తిగా విఫలమైందని, రక్షణ కోసం పోలీసువారిని ఆశ్రయిస్తే న్యాయం అన్యాయం అనే విచక్షణ లేకుండా తెలుగుదేశం నాయకులు చెప్పే బాధితుల మీదే కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు.వరస హత్యలతో నందిగామ రికార్డుల్లో నమోదయిందని ఇంత గొప్పగా మన పాలకులు పాలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు




## ఆస్తి కోసం కన్న తండ్రి పై కసాయి కొడుకు దాడి

**చందర్లపాడు, జనవరి 18, మేజర్ న్యూస్:** మండలంలోని ముప్పాళ్ల గ్రామంలో ఆస్తికోసం మానవత్వం మరిచి జన్మనిచ్చిన కన్న తండ్రి పై కొడుకు శేఖర్ దాడి చేశాడు.వివరాల్లోకి వెళితే పసుపులేటి వెంకటేశ్వర్లు కు నలుగురు కుమార్తెలు, ఒకే ఒక్క కొడుకు, కుమారుడ్ని గారాబంగా పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులను కనికరం లేకుండా భార్య మాటలు విని ఆస్తికోసం కర్రతో దాడి చేశాడు, సంక్రాంతి పండక్కి వచ్చిన కుమార్తెలపై దాడికి యత్నం, సోదరి అని కూడా చూడకుండా కారం చల్లి మరీ కొట్టారని చెల్లెలు ఆరోపించారు.తండ్రి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తండ్రి పేరు మీద ఉన్న ఇల్లు ఆస్తిని తన పేరు మీద మార్చాలని ప్రతిరోజు వాదనకు దిగుతున్నాడు. ఉన్న ఆస్తిని కొడుకు పేరు మీద రాస్తే తనకు ఆధారం ఉండదని నా బాధ... నా భార్య ని నన్ను ఎవరు పట్టించుకుంటారు. నా ఆస్తి ఎక్కడికి వెళ్లదని, కొడుకే ఇస్తానని చెబుతున్న భార్య మాటలు విని నాపై, తల్లిపై, చెల్లెలిపై దాడికి పాల్పడ్డాడు. నా చేతి గోళ్ళు, కాలి గోళ్ళు పీకివేశాడు.దయచేసి పోలీసు వారు పట్టించుకొని నా కొడుకు పసుపులేటి శేఖర్ పై కేసు నమోదు చేయవలసిందిగా కోరుతున్నాను. నాయకులకు, గ్రామ పెద్దలకు, నా కొడుకు శేఖర్ మా జోలికి రాకుండా చేయవలసిందిగా కోరుతున్నాను. అని వేడుకుంటున్నారు.అనంతరం నేషనల్ హ్యూమన్ రైట్స్ క్రైమ్ కంట్రోల్ బ్యూరో పద్మజ మాట్లాడుతూ పసుపులేటి వెంకటేశ్వర్లు కొడుకు పసుపులేటి శేఖర్ పై పెట్టిన కేసు గురించి డిసెంబర్ 24 నుండి తెలుసని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలి. ఈ సంఘటనపై నందిగామ ఏసీపీ. తిలక్ ను సంప్రదించగా వయసులో పెద్దవారు మీరే పట్టించుకోని న్యాయం చేయమని కోరగా సీనియర్ సిటిజన్ అయినంత మాత్రాన రెడ్ కార్పేట్ వేయమంటారా అని అన్నారని తెలిపారు. ఇలాంటి వారికి రక్షణ లేకుండా పోతే ఎలా అని నేను అడుగుతున్నాను. దయచేసి ఇప్పటికైనా స్పందించి వాళ్లకి న్యాయం చేయాలని కోరారు.

## ఉన్నత న్యాయస్థాన ఆదేశాలకు వ్యతిరేకంగా బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి తొలగించడం సరికాదు



**విజయవాడ మేజర్ న్యూస్:** ఉన్నత న్యాయస్థాన ఆదేశాలకు వ్యతిరేకంగా తనను కాకినాడ బార్ ఎగ్జిక్యూటివ్ కమిటీ నుండి తొలగించడం సరి కాదని ప్రముఖ న్యాయవాది జగన్నాధస్వామి ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... నా క్లయింటు సంబంధించిన సివిల్ దావా విషయమై నేను కోర్టుకు హాజరు కావలసి వచ్చినదని, నా క్లయింటుకు న్యాయము చేయుటకు, నా వృత్తి ధర్మమును దృష్టిలో వుంచుకుని కోర్టు ఎదుట హాజరై ఇంజక్షన్ దావాను దాఖలు చేశానని చెప్పారు. కేవలం కాకినాడలోనే కాక, మిగిలిన ప్రాంతాలలో కూడా కొందరు న్యాయవాదులు అత్యవసర పరిస్థితులలో యూనిఫామ్ను ధరించి కాని, యూనిఫామ్ ధరించ కుండా కాని నిరసన సమయంలో కోర్టు ఎదుట హాజరైనారు. కాని కాకినాడ బార్ అసోసియేషన్లో గల రాజకీయాల కారణముగా పక్షపాత బుద్ధితో కేవలం నన్ను మాత్రమే సస్పెండ్ చేయడం జరిగినది. ఇటువంటి సంఘటన రాష్ట్రములో ఇతర బార్ అసోసియేషన్లలో జరిగిన దాఖలాలు లేవన్నారు.

నేను ఇటీవల ది.17-01-2025 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్కు ఫిర్యాదు చేసాను. సుప్రీంకోర్టు తీర్పును వక్రీకరిస్తూ కోర్టు విధులను బహిష్కరించినందుకు, నన్ను బార్ నుండి సస్పెండ్ చేసినందుకు కారణమైన బార్ అసోసియేషన్ న్యాయవాదులపై తగు చర్యలు తీసుకొన వలసినదిగా ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ను కోరుచున్నానన్నారు.



## 3వ ఎడిషన్‌తో తిరిగొచ్చిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్

**గుంటూరు మేజర్ న్యూస్ :** సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ ఈ నెల 14న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియాప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన, ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది. బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్ లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది. ఈ ఫెస్టివల్ హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, గౌహతి నాలుగు ప్రధాన యువ కేంద్రాల్లో ప్రయాణించింది.

## సామ్‌సంగ్ హెల్త్ యాప్‌లో వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల ఫీచర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎల క్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్ సంగ్ హెల్త్ యాప్‌లో హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు ప్రకటించింది. వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సృష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుంది. భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించవచ్చు. ఇది వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను నిర్వహించే విధానాన్ని మారుస్తుంది.

## గోగుల రమేష్ హఠాన్మరణం టీడీపీకి తీరనిలోటు

### టీడీపీ సీనియర్ నాయకులు కొప్పోలు శ్రీనివాసచౌదరి



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, 17, 18 డివిజన్ ల క్లస్టర్ ఇంచార్జ్ గోగుల రమేష్ హఠాన్మరణం టీడీపీకి తీరనిలోటని టీడీపీ సీనియర్ నాయకులు కొప్పోలు శ్రీనివాసచౌదరి అన్నారు. శుక్రవారం ఆయన గోగుల రమేష్ మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా పలు సేవా కార్యక్రమాల్లో కూడా పాల్గొన్న గోగుల రమేష్ ఇలా హఠాత్తుగా మరణించడం బాధకరమన్నారు. ఆయన మృతి కారణంగా శోకసంద్రంలో మునిగిన ఆయన కుటుంబానికి శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. ఆయన కుటుంబానికి పార్టీతో పాటు, తాము కూడా అండగా ఉంటామన్నారు.

### దళితులపై అగ్రవర్ణ కులస్తుల దాడి

## సమగ్ర దర్యాప్తు చేస్తాం : డి.ఎస్.పి



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల దళితులపై అగ్రవర్ణాల వారు దాడి చేశారని ఆరోపణ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేసి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పి అబ్దుల్ సుభాన్ తెలిపారు. ఈ మేరకు తూర్పు తెలుగు పాలెం లో బాధితుల ఇంటి వద్దకు వెళ్లి దాడిలో గాయపడిన వారి వద్ద నుండి వివరాలు సేకరించి ఘటన జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ బాధితులను విడివిడిగా విచారించామని చెబుతూ వారికి తగిన న్యాయం చేస్తామని అన్నారు. దీంతో స్థానిక దళితులు ఎస్ఐ పై చర్యలు తీసుకోవాలని డిఎస్పిడి కోరారు. తమ కొట్టారని తెలిసి పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేసిన ఏమాత్రం స్పందన లేదని డీఎస్పీ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. బాధితులు డిఎస్పీ వద్ద మాట్లాడుతూ అగ్రవర్ణానికి చెందిన కొంతమంది గుండాల రౌడీలల ప్రవర్తించి మా ఇంటి మీదకు వచ్చి దాడి చేశారని తెలిపారు. అంతేగాక తమను కులం పేరుతో దూషించారని అంబేద్కర్ విగ్రహం సాక్షిగా మిమ్మల్ని అడిగేవాడు ఎవడున్నారని సవాళ్లు విసిరారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బందర్ రూరల్ సీఐ, పోలీసు సిబ్బంది రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# వాడవాడలా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



**పెడన, మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్న సినీ వినీలాకాశంలో ధ్రువతారగా నిలిచిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, పేదవాడికి కూడు,గూడు,గుడ్డ అందించాలన్న లక్ష్యంతో తెలుగుదేశంపార్టీని స్థాపించి రాజకీయరంగంలో సరికొత్త చరిత్రను సృష్టించిన నందమూరి తారకరామారావు సేవాస్ఫూర్తిని ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లేజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ ( ఉచిత రక్తదాన శిబిరం) ను నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ తమ పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహాకూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక ఎన్టీఆర్



**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్ :** తెలుగువారి ఆత్మగౌరవాన్ని నలుదిశలా వ్యాపింపజేసిన మహోన్నత వ్యక్తి ఎన్టీఆర్ అని స్థానిక శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన స్వగ్రామమైన నిమ్మకూరులో ఎన్టీఆర్ – బసవతారకం విగ్రహాలకు కుమార్ రాజా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముందుగా ఎమ్మెల్యే కుమార్ రాజా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, గ్రామ సర్పంచ్ పడమట శ్రీనివాసరావు, కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, ఆ పార్టీ నాయకులు మండపాక శంకర్ బాబు, అనగాని మురళి, నందమూరి ప్రసాద్, నందమూరి శివరామకృష్ణ, కుదరవల్లి రఘురామయ్య, వీర్ల నరేష్, దగ్గుబాటి ఫణీంద్ర, చాట్ల రమేష్, కేదరాశిపల్లి శ్రీను లతోపాటు కార్యకర్తలు, ఆ గ్రామస్తులు పాల్గొన్నారు.

అనంతరం పామర్రు సెంటర్ లోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఎన్టీఆర్ విగ్రహానికి కుమార్ రాజా పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ విగ్రహ కమిటీ చైర్మన్ కుదరవల్లి చలపతిరావు, ఆ పార్టీ నాయకులు వల్లూరుపల్లి గణేష్, కళ్ళేపల్లి నాంచారయ్య, జక్కా శ్రీనివాసరావు, గొట్టిపాటి లక్ష్మీ దాసు, పామర్రు డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కొసరాజు వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి తాడిశెట్టి నరేష్ తదితరులతో పాటు నియోజకవర్గంలోని వివిధ గ్రామాలకు చెందిన తెలుగుదేశంపార్టీ నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం ఎన్టీఆర్ సతీమణి బసవతారకం స్వగ్రామమైన కొమరవోలు గ్రామంలో కూడా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో హాజరుకాగా కొద్దిసేపు ముచ్చటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండలంలోని జమీగొల్వేపల్లి గ్రామంలో కూడా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో నియోజకవర్గంలోని నాయకులతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పామర్రు నియోజకవర్గంలో...

**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పండుగ వాతావరణం లో వర్ధంతి వేడుకలు నిర్వహించారు, బడుగు, బలహీన వర్గాల వారి కోసం ఏర్పాటు అయిన తెలుగుదేశం పార్టీ తమకు ఇప్పటివరకు అండగా నిలబడిందని, రానున్న కాలంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఈ సందర్భంగా పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని పామర్రు, తోట్లవల్లూరు, పమిడిముక్కల, పెదపారుపూడి మండలాల్లో నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో



పాల్గొని ఆయా గ్రామాల్లో గల ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలు గ్రామాల్లో ఎన్టీఆర్ చిత్రపటాలు ఏర్పాటుచేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పార్టీల మండల కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులు, గ్రామ కమిటీల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీకి చెందిన స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. తోట్లవల్లూరు మండలంలో గరికపర్రు, పెనమకూరు తదితర గ్రామాలలో మండల పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరామప్రసాద్ స్థానిక నాయకులతో కలిసి ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే పెదపారుపూడి మండలంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (పండు) ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## ఉల్లిపాలెం గ్రామం కూడలిలో..



**కోడూరు: మేజర్ న్యూస్ :** ఉల్లిపాలెం గ్రామం కూడలిలోని మాజీ ముఖ్యమంత్రి, నటసార్వభౌముడు స్వర్గీయ నందమూరి తారక రామరావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, చేతుల మీదగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలను కొనియాడారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డెర సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరుపతి శ్రీనివాసరావు, పీసీ చైర్మన్ దేవన బోయన వెంకటేశ్వరరావు, మర్రే గంగయ్య, బచ్చు వెంకట్ నాథ్, పిట్టలంక సర్పంచ్ కనకాల వెంకటేశ్వరరావు తో పాటు మండల జనసేన, తెలుగుదేశం నేతలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తాం

**ఏపీ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ ఆశయ సాధనలో అనుక్షణం పనిచేస్తామని ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. స్థానిక రైతుపేట పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులు అర్పించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన లెజెండ్రీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ క్రమంలో మాట్లాడుతూ, నిరుపేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు నింపిన.. మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## కంచికచర్ల మండల కేంద్రంలో..

**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** తెలుగు వారి ఖ్యాతిని నలు దిశల ఎగబాకి ఢిల్లీ వరకు వ్యాప్తింపజేసిన ఘనత నందమూరి తారక రామారావు దేనని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు పేర్కొన్నారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నేత తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ముందుగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరం ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో నాయకులు,కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు,మాజీ ఏఎంసీ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, గుత్తారత్నం, పట్టణ దేశం పార్టీ అధ్యక్షులు వేమ వెంకటరావు,అన్నదాత కృష్ణ,బుడ్డి మల్లికార్జునరావు,తాడపనేని లక్ష్మణరావు,నంబూరు నాగేశ్వర రావు,గ్రంధి దుర్గారావు,మండల సమాఖ్య అధ్యక్షురాలు నల్ల నాగుల అరుణ,బర్రె శంకరరావు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లంకా లితీష్ ఆధ్వర్యంలో రక్తదానం



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మనం దానం చేసే ప్రతి రక్తపుబొట్టు మరో ప్రాణాన్ని నిలబెడుతుందని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ శనివారం ప్రారంభించారు. ముందుగా ప్రధాన సెంటర్లో స్వర్గీయ అన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంకా లితీష్ ని, రక్తదాతలను అభినందించారు. అనంతరం మైలవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ ఎస్.వి.ఎన్ నివృతరావు, ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టీడీపీ కోటి సభ్యత్వాలతో అన్న ఎన్టీఆర్‌కి ఘనంగా నివాళి



**జి కొండూరు మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రపంచవ్యాప్తంగా కోటి సభ్యత్వాలకు పైగా నమోదుతో అన్న ఎన్టీఆర్ కి మనం ఇస్తున్న ఘనమైన నివాళి ఇదే అంటూ మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండలం కొటికలపూడి గ్రామంలో విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా అన్న ఎన్టీఆర్ రెండు విగ్రహావిష్కరణ కార్యక్రమాల్లో మైలవరం సభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. జోహార్ ఎన్టీఆర్, జై టిడిపి అంటూ నినదించారు. అనంతరం గోకులాన్ని ప్రారంభించారు. ముందుగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఆశయాల సాధనకు కార్యకర్తలు నడుం బిగించాలి

**కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు**






**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు దివంగత ముఖ్యమంత్రి ఎన్. టి. రామారావు ఆశయాల సాధనకు ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త నడుం బిగించాలని కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఎన్. టి. ఆర్. వర్ధంతి సందర్భంగా ఆయన ఎన్.టి. రామారావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్. ఎస్. ఆర్. ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్.టి. ఆర్. ప్రవేశ పెట్టిన పలు పథకాలు ఇతర రాష్ట్రాలలో కూడా అమలు జరుగుతున్నాయని, ప్రపంచ స్థాయిలో ఎన్.టి.ఆర్. జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఎస్.ఎస్.ఆర్. పేర్కొన్నారు. రానున్న రోజులలో తెలంగాణాలో కూడా తెలుగుదేశం పార్టీ గత వైభవాన్ని చాటుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్.టి.ఆర్. ప్రవేశపెట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, హిందూ ముస్లిం, క్రిస్టియన్ కుటుంబాల వారికి సంక్రాంతి, బక్రీద్, క్రిస్టమస్ కానుకలు అందిస్తున్నారని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం కళాశాల స్థాయిలో కూడా ప్రారంభించారని, పేదవానికి పట్టెడన్నం పెట్టాలనే ఉద్యేశ్యంతో "అన్న క్యాంటీన్లు" పునరుద్ధరించారని,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా నాలుగు వేల రూపాయలు ఇస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకునారని ఉద్యోగులకు జీతాలు, అన్ని రకాల పింఛన్లు ప్రతి నెలా ఒకటవ తేదీన అందిస్తున్నారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పనులు, అమరావతి నిర్మాణం పనులు పరుగులు పెట్టిస్తున్నారని, అమరావతిని ప్రపంచ పటంలో నిలిపేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు.

## జి.కొండూరులో ఘనంగా అన్న ఎన్టీఆర్ 29వ వర్ధంతి.



**జి కొండూరు మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. జి.కొండూరులోని పంజా సెంటర్లో అన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాద్, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. జోహార్ ఎన్టీఆర్, జై టిడిపి అంటూ నినదించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ చేసిన సేవలను వివరించారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి అన్న ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణతో కూడిన పార్టీ అన్నారు. అందరూ అన్న ఎన్టీఆర్ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ మైలవరం నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాలకొటేశ్వరరావు (బాల), తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కుంటముక్కలలో యుగపురుషుడు ఎన్టీఆర్ కు ఘన నివాళి

**జి.కొండూరు మేజర్ న్యూస్ :** కుంటముక్కల గ్రామంలో యుగపురుషుడు ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా కుంట ముక్కల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలవేసి నాయకులు కార్యకర్తలు ఘన నివాళులర్పించారుమండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ మాట్లాడుతూమరణం లేని మహా నాయకుడు అన్న ఎన్టీఆర్.యుగానికి ఒక్కడు తరతరాలకు చెరగని చరిత్ర రాసిన మూడక్షరాల ప్రభంజనం స్వర్గీయ ఎన్టీఆర్.తెలుగు జాతికి కీర్తి కిరీటం.. ఆంధ్ర రాజకీయాలలో పెను సంచలనం.. పేదోడి గుండెల్లో దైవం.. నిలువెత్తు నాయకత్వానికి నిదర్శనం నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా తెలుగు ప్రజలకు ఆయన అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సంధి పాము జయ లక్ష్మి, సుఖవాసి శ్రీహరి, లంక నాగేశ్వరరావు, మనం నాగేశ్వరరావు,తమ్ముల దుర్గారావు, కొమ్మ వరపు వెంకటేశ్వరరావు, ఎడవల్లి వెంకటేశ్వరరావు, పి వెంకట్రావు,లక్ష్మణ,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ వల్లే బడుగు- బలహీనవర్గాలకు రాజకీయ అవకాశం దక్కింది

**ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు.**



**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తొలుత గన్నవరం క్యాంప్ కార్యాలయం లో మెగా బ్లడ్ బ్యాంక్ ప్రారంభించారు. అనంతరం గన్నవరం సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముస్తాబాద్ కార్యక్రమంలో వర్ధంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ.. తెలుగువారికి ప్రపంచ వ్యాప్త గుర్తింపు తెచ్చింది అన్న ఎన్టీఆర్ అని గుర్తు చేసారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రి కాకా మునుపు మదరాసీలుగా గుర్తించే వారిని కానీ ఎన్టీఆర్ సీఎం అయినా తర్వాత ఆంధ్రులుగా గుర్తింపు తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ ఆస్తిలో స్త్రీలకు సమానహక్కు, రెండు రూపాయలకు కిలో బియ్యం, ప్రతిపేదవాడికి సొంతింటి కల వంటి పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. ఆస్తిలో సమానహక్కును అందరూ పాటించాలని అది చట్టమని చట్టానికి మాజీ ముఖ్యమంత్రి తో పాటు ఎవరు అతీతులు కారు అని వ్యాఖ్యానించారు. ఎన్టీఆర్ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని ఆయన మరణంహ లేని మహానాయకుడని కొనియాడారు. అన్న నందమూరి తారకరామారావు టీడీపీ ఏర్పాటు చేయడం వల్ల బడుగు-బలహీన వర్గాలకు రాజకీయ అవకాశం దక్కిందని గుర్తు చేశారు. గన్నవరం కూడలి లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహ ఏర్పాటుకు సహకరిస్తానని, పార్టీ నేతలు కూడ తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. చరిత్రలో అమరావతి, ఎన్టీఆర్ పేర్లు అజరామరం అని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రంగన్నగూడెంలో ఎన్టీఆర్ 29వ వర్ధంతి వేడుకలు

**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** దేశంలోనే మొట్టమొదటి సారిగా పేదవారి సంక్షేమం గురించి ఆలోచించిన మానవతామూర్తి ఎన్టీఆర్ అని నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా, గన్నవరం నియోజవర్గం, బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ నందమూరి తారక రామారావు 29 వ వర్ధంతి కార్యక్రమాన్ని గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఉదయం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న కీర్తిశేషులు నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి, పూజా కార్యక్రమం నిర్వహించి ఘనం గా నివాళులు అర్పించి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు, గ్రామస్తులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న గ్రామ ప్రముఖులు, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు, నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ ఆకలితో అలమటిస్తున్న అట్టడుగు వర్గాల కు 2 రూపాయలకే కిలో బియ్యం అదందించి అకలి తీర్చిన అన్నదాత, నీడ లేని నిరుపేదలకు పక్కా ఇళ్లు నిర్మించి కట్టుకోవడానికి బట్టలు లేని నిర్భాగ్యులకు చీరలు, ధోవతులు అందించిన మానవతామూర్తి ఎన్టీఆర్ అని అన్నారు. రైతులకు 50 రూపాయలకే హార్స్ పవర్ విద్యుత్ అందించి దేశవ్యాప్తంగా అప్పట్లోనే 11 వేల కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేయించి, విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, ఎస్సీ, ఎస్టీలకు సంక్షేమ, ఆశ్రమ పాఠశాలలు ఏర్పాటు చేసి ప్రజా సంక్షేమ పాలనకు బాటలు వేసి, భారత రాజకీయాలు మలుపు తిప్పిన మహా నాయకుడు ఎన్టీఆర్ అన్నారు. 1983లో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్టీరామారావు అంతకు ముందు ఉన్న విద్యుత్ బిల్లుల వ్యవస్థను రద్దు చేసి హార్స్ పవర్ కి 50 రూపాయల పద్ధతి ప్రవేశపెట్టడం వల్ల గన్నవరం నియోజకవర్గం మెట్ట ప్రాంతంలో ఇతోదికంగా సబ్ మెర్సిబుల్ గొట్టపు బావులు అభివృద్ధి చెంది వాటి కింద చెరుకు, వరి,మిర్చి, ఆయిల్ పాం, పత్తి, మొక్కజొన్న కూరగాయ పంటలు పండించి ఆర్థిక స్వావలంబన సాధించారని అన్నారు. ఇదే విద్యుత్ విధానాన్ని గత తెలుగుదేశం ప్రభుత్వంలో 2014-2019లో అప్పటి ముఖ్యమంత్రి ప్రస్తుత తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుగారు కొనసాగించారని, గత వైసిపి ప్రభుత్వం 2019-2024లో కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులకు సాగిలపడి వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించే పాప కార్యానికి పూనుకుందని, ఈ వ్యవస్థ అమల్లోకి వస్తే మెట్ట ప్రాంత రైతులు కుదేలవ్వటం ఖాయమని గమనించిన ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించే ప్రసక్తిలేదని ప్రకటించటం రైతులకు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ప్రస్తుత ఎన్.డి.ఏ ప్రభుత్వంలో అందరూ బాగుంటేనే నిజమైన సంక్రాంతి అని గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గత వైసీపీ ప్రభుత్వంలో వివిధ వర్గాలకు సంవత్సరాల తరబడి పెండింగ్ లో పెట్టిన బిల్లులు చెల్లించటానికి 6,700 కోట్ల రూపాయలు విడుదల చేసి ఖాతాలలో జమ చేయడం చేయటం రాష్ట్రచరిత్రలో మొట్టమొదటిసారి అని అన్నారు. ఈ సంక్రాంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మభూమి స్ఫూర్తితో పేదల జీవితాన్ని మార్చే ప్రభుత్వం, ప్రైవేట్, ప్రజలు పార్టనర్ షిప్ (పి4) తో ప్రకటించిన కార్యక్రమాన్ని గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వవిప్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సహకారంతో గన్నవరం నియోజకవర్గంలో అన్ని గ్రామాల్లోని దేశవిదేశాలలో ఉన్నతస్థానాల్లో స్థిరపడ్డ ప్రవాసాంధ్రులు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, గ్రామ టి.డి.పి అధ్యక్షులు మొవ్వా వేణుగోపాల్, ఎన్.ఆర్.ఐ కసుకుర్తి ధశరధ్, ఎం.పి.సి.ఎస్ అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ బి.జె.పి నాయకులు కసుకుర్తి వెంకట శాస్త్రులు, గ్రామ టి.డి.పి నాయకులు నెరుసు వెంకటేశ్వరావు, కనకవల్లి శేషగిరిరావు, ఇలపర్తి సంసోను, దేవరకొండ శ్రీనివాసరావు, కసుకుర్తి సత్యనారాయణ రావు, ఆళ్ళ సత్యనారాయణ, తుమ్మల వెంకటేశ్వరరావు, లావు వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త సమస్యకు శాశ్వత పరిష్కారం



**గన్నవరం, జనవరి 18, మేజర్ న్యూస్ :** గన్నవరం పంచాయతీలో సుదీర్ఘ కాలంగా పెండింగ్లో ఉన్న చెత్త సమస్య కు శాశ్వత పరిష్కారం చూపుతున్నట్లు ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం- ఆగిరిపల్లి రోడ్డు లో చేపట్టిన చెత్తకుప్పల తొలగింపు పనులను శనివారం ఆయన పరిశీలించారు. రోడ్డుకు ఇరువైపులా చెత్త కుప్పలు లేకుండా శుభ్రం చేయించి మట్టి పోయ డంతోపాటు మొక్కలు నాటాలని పంచాయతీ అధికారులను ఆదేశించారు. గత కొన్ని ఏళ్లు గా గన్నవరం పంచాయతీలో చెత్తను ఆగిరిపల్లి రోడ్డులో పారవేయడం ద్వారా తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో జనాలు ఇబ్బందులు పడుతున్నారని, చెత్తను కాల్చడం ద్వారా వచ్చే పొగతో ప్రయాణికులు నానా అగచాట్లకు గురవుతున్న సమస్యలను పంచాయితీ ప్రజాప్రతినిధులు తన దృష్టికి తెచ్చినట్లు తెలిపారు. ఈ సమస్య కు శాశ్వత పరిష్కారం చూపే దానిలో భాగంగా రూ. 60 లక్షలతో చెత్త తరలింపు యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. అదేవిధంగా ఆగిరిపల్లి రోడ్డు లో పోసిన చెత్తను బయటకు తరలింపుకు ఆదేశాలు ఇచ్చామన్నారు. రోడ్డు కిరువైపులా గ్రీనరీ ఏర్పాటు చేస్తారని చెప్పారు. గన్నవరం పట్టణంలో ప్రజలకు ఏ సమస్య వచ్చిన పరిష్కారానికి తాను ముందు ఉంటానని హామీ ఇచ్చారు. చెత్తకుప్పలు లేకుండా చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పంచాయితీలో అభివృద్ధి పనులకు సహకారం అందిస్తానని యార్లగడ్డ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, టిడిపి నాయకులు కాసర్నేని రంగబాబు, గూడపాటితులసి మోహన్, బోయపాటి బుల్లయ్య, పంచాయతీ కార్యదర్శి చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టుముక్కలలో స్వచ్ఛ ఆంధ్ర



**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** గొట్టుముక్కల గ్రామంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. సచివాలయ సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు, అంగనవాడి టీచర్లు ఆయాలు ర్యాలీగా స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ సందర్భంగా గ్రామంలో ప్రజలు పరిశుభ్రత పాటించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వేణుగోపాల స్వామి సెంటర్, శివాలయం సెంటర్లో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహిస్తామని ప్రమాణం చేశారు. నివాస గృహాలను, దొడ్లలో, ఖాళీ ప్రదేశాలలో ప్రజలు శుభ్రత చేయాలని, చెత్తాచెదారాలను, రోడ్ల పక్క వేయరాదని ఈ సందర్భంగా వారు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుళ్ళి మల్లి రాజ్ కుమార్, ఉప సర్పంచ్ గోగినేని అమర్నాథ్, కార్యదర్శి వనిత, వార్డ్ మెంబర్లు సహాయ కార్యదర్శి షేక్ యాసిన్, ఇతర సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగనవాడి పాల్గొన్నారు.



## వెంట్రప్రగడలో స్వచ్ఛ దివస్‌లో భాగంగా మొక్కలు నాటిన చంటి



**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్ :** పెదపారుపూడి మండలం వెంటప్రగడ గ్రామంలో స్వచ్ఛ - ఆంధ్ర, స్వచ్ఛ - దివస్ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం వద్ద మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (చంటి) మొక్కలు నాటారు. ప్రతి నెల మూడవ శనివారం నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రామ సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న రమేష్ చౌదరి మొక్కలు నాటి గ్రామం పరిశుభ్రంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పలువురు గ్రామస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం




**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** స్థానిక ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లో సీఐ అశ్రపున్నిసా బేగం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టేషన్ ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించారు. చుట్టుప్రక్కల పరిసరాలను శుభ్రం చేశారు. ప్రజలందరూ కూడా తమ చుట్టూ ఉన్న పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని బేగం విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## పచ్చదనం పరిశుభ్రం పరిపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తుంది



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కానూరు పంచాయతీ లోని పెదకానూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కృష్ణా జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ ఆధ్వర్యం లో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి నెల మూడవ శనివారం తప్పకుండా ప్రతి గ్రామ పంచాయితీలో జరపాలని, గ్రామ ప్రజలందరూ పాల్గొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ గా తీర్చి దిద్దాలని గోపు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర,స్వచ్ఛ దివస్ కార్యక్రమం వల్ల పచ్చదనం పరిశుభ్రత పెరిగి ఆరోగ్యం పెంపొందుతుం దన్నారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, పాఠశాల పరిసరాలు బాల బాలికలతో కలిసి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో బొమ్మిడి ఏడుకొండలు, పీతా రాము,మోపిదేవి కృష్ణ,మోకా వెంకన్న, గోపు వెంకట రమణ, బోలిశెట్టి నాని, బొమ్మిడి కొండలరావు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజేష్, ఎ ఎన్ ఎమ్ శ్రీదేవి, ఆశ వర్కర్స్, అంగన్వాడీ టీచర్స్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంచికచర్లలో స్వచ్ఛ ఆంధ్ర



**కంచికచర్ల జనవరి 18 మేజర్ న్యూస్ :** స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని ఎండిఓ లక్ష్మీకుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో చెత్తాచెదారం తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యాలయ ఆవరణలో శుభ్రత పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమాన్ని నెలలో మూడో శనివారం అందరూ తప్పనిసరిగా ఆచరణలో పెట్టాలని ఎండిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాస్, గ్రామపంచాయతీ జూనియర్ అసిస్టెంట్లు రామారావు, శివప్రసాద్, బిల్ కలెక్టర్ రఘు,వెలుగు సీసీలు స్రవంతి,శేషారాణి, సచివాలయ సిబ్బంది,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్ర ఆంధ్రప్రదేశ్ను సాధించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్




**పెడన, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత కొరకు ప్రతిరోజు కొంత సమయం కేటాయిస్తూ తన వంతు కృషిగా స్వచ్ఛ కార్యక్రమం కొరకు శ్రమదానం చేసి పరిశుభ్రంగా ఆంధ్రప్రదేశ్ను కృషి చేస్తానని కట్టుబడి ఉంటానని ప్రతి ఒక్కరూ ప్రమాణం చేయాలని నియోజవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ కోరారు. ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం వద్ద స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత మాట్లాడుతూ పరిసరాలను పరిసరభంగా ఉంచుకునే బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని అన్నారు. దానివల్ల ప్రజా ఆరోగ్యానికి భంగం కలగకుండా ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పురపాలక సంఘ కార్యాలయ సిబ్బందితో, పారిశుద్ధ్య కార్మికులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎం.గోపాలరావు,టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ కార్మికులు, తదితరులు ఉన్నారు.

## చేకూరి కోటేశ్వరరావుకు ఘన నివాళులు



**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** పట్టణంలోని రైతు పేటలోని ఆంజనేయ టవర్స్‌లో కే డి సి సి బ్యాంక్ ఏరియా మేనేజర్ పారుపల్లి దుర్గాప్రసాద్ యొక్క తాతయ్య చేకూరి కోటేశ్వరరావు పెద్దకర్మ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దుర్గా మిత్ర బృందం చావా సతీష్, వడ్డెల్లి శ్రీనివాసరావు, దర్శి చంటి, పరశురాం, బుచ్చిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు గ్రామంలో ఘనంగా పల్లె పండుగ





**హనుమాన్ జంక్షన్, జనవరి 18, మేజర్ న్యూస్ :** పార్టీకి నిబద్ధతతో పనిచేస్తూ ప్రజలతో కలిసిమెలిసి ఉంటూ నియోజకవర్గం అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బాపులపాడు మండలం, వేలేరు గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం జరిగిన రోడ్లు శంకుస్థాపన కార్యక్రమానికి గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. గ్రామానికి (ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్) సీసీ రోడ్డు గ్రాంట్ సుమారుగా కోటి రూపాయల వరకు ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా 65 లక్షల రూపాయలు నేషనల్ హైవే నుంచి వేలేరు గ్రామానికి వచ్చే హైస్కూల్ రోడ్డు శాంక్షన్ వచ్చింది., ఆర్ డి ఎస్ ఎస్ స్కీమ్ కింద సుమారు కోటి 15 లక్షల రూపాయలు నిధులతో పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శనివారం శంకుస్థాపన కార్యక్రమం చేసినందుకు గ్రామస్తులు, విద్యార్థులు అందరూ కూడా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. అందులో భాగంగానే ఎలక్షన్ సమయంలో గ్రామస్తులు యార్లగడ్డ విజయాన్ని, తెలుగుదేశం పార్టీ విజయాన్ని కాంక్షిస్తూ వేలేరు ముఖద్వారం దగ్గర ఉన్నటువంటి వినాయక స్వామి, కోదండ రామాలయం గుడిలో మొక్కులు తీర్చుకోవటం జరిగింది.

# పచ్చదనం పరిశుభ్రతలో ఉద్యోగుల భాగస్వామ్యం అవసరం





## ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ పాటించాలి

### జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ.

**విజయవాడ, మేజర్ న్యూస్ :** పచ్చదనం పరిశుభ్రతలో ప్రజల భాగస్వామ్యం తో పాటు ఉద్యోగుల భాగస్వామ్యం ఎంతో అవసరమని ప్రభుత్వ కార్యాలయాలలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విధిగా అమలు చేసి కార్యాలయాలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా కృషి చేయాలనీ అధికారులకు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా శనివారం స్టేట్ గెస్ట్ ఆవరణలో గల సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమానికి కలెక్టర్ జి. లక్ష్మీశ ముఖ్య అతిథిగా హాజరై పారిశుధ్య పనులు నిర్వహించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం ద్వారా జిల్లాలోని ప్రతి గ్రామం మున్సిపాలిటీలో పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి నెల మూడోవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించడం జరిగిందని ఆ రోజు పెద్ద ఎత్తున పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్య వంతులను చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.ప్రతి గృహ యజమానుల్లో పచ్చదనం పరిశు భ్రత పట్ల అవగాహన కల్పించి తడి పొడి చెత్తలను విడివిడిగా డస్ట్ బిన్సుల్లో వేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. సేకరించిన వ్యర్థాల సంపద సృష్టి కేంద్రాలు తరలించి వర్మీ కంపోస్ట్ ను తయారు చేసి అతితక్కువ ధరకే రైతులకు అందజేస్తామన్నారు. బహిరంగ ప్రదేశాలు రోడ్ల వెంట వ్యర్థ పదార్థాలను వేసే అలవాట్లు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని తన ఇంటి పరిశుభ్రత ఎంత ముఖ్యమో పరిసరాల పరిశుభ్రత కూడా అంతే ముఖ్యమనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. అప్పుడే గ్రామాలు పట్టణాలలో పరిశుభ్రమైన నెలకుంటుందని తద్వారా అంటురోగాలు నివారించి స్వచ్ఛమైన వాతావరణం ప్రజలకు అందుతుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు ఆవరణలో పేరుకుపోయిన చెత్తను వ్యర్థాలను వారంరోజుల్లో తొలగించాలని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. కార్యాలయపు అధికారులు సిబ్బందిని భాగస్వాములను చేసి కార్యాలయాల పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలను ఆకస్మిక తనిఖీ చేస్తానని కార్యాలయాలు పరిశుభ్రత ఆవరణలో ఆహ్లాదకర వాతావరణం లోపిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి యు. సురేంద్రనాథ్, ఏపీఎస్. వివి. ప్రసాద్, ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి ఎ. రవీంద్రరావు, ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో ఆర్డినేటర్ జె. సుమన్, గురుకుల పాఠశాల డీఈవో కె. రాజేశ్వరి, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి అబ్దుల్ రబ్బాని, భూ సేకరణ కోర్ట్ రిజిష్టర్ ఎన్. సూర్యనారాయణ, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# స్టార్ హోటల్స్‌కు అనుకూలమైన ఎక్సైజ్ పాలసీ అమలు చేయాలి



**విజయవాడ, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని స్టార్ హోటల్స్ కు అనుకూలమైన ఎక్సైజ్ పాలసీని అమలు చేయాలని ఏపీ హోటల్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వి స్వామి కోరారు. ఏపీ హోటల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వి స్వామి, తాజ్ గేట్ వే అధినేత రాజయ్య, మురళీ ఫార్చూనర్ అధినేత ముత్తవరపు మురళీ లు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును శుక్రవారం రాత్రి సీఎం నివాసంలో మర్యాదపూర్వకంగా కలిచారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వి స్వామి సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టికి పలు విషయాలను తీసుకువచ్చారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణా, తమిళనాడు, కేరళ, కర్ణాటక, మహారాష్ట్ర లలో అమలవుతున్న ఎక్సైజ్ పాలసీ జీవో లను చూపించి, మన రాష్ట్రంలో ఏడాదికి ఎక్సైజ్ ఫీజు రూ. 68 లక్షలు ఉందని, కావున సవరించాలని కోరారు. అలాగే రన్నింగ్ లో ఉన్న హోటల్స్ కు ఇండస్ట్రీ స్టేటస్ అమలు చేయాలని, విద్యుత్ రేట్లు తగ్గించాలని అలాగే మున్సిపల్ టాక్స్ లు తగ్గించాలని కోరారు. హోటల్స్ అసోసియేషన్ వారి విజ్ఞాపనలను విన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు. హోటల్స్ యాజమాన్యాలకు ఇబ్బంది లేకుండ ఎక్సైజ్ పాలసీని అమలు చేస్తామని హామి ఇచ్చారు.

# పశు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**విజయవాడ, మేజర్ న్యూస్ :** పశువుల ఆరోగ్య పరిరక్షణతో పాటు ఉత్పాదకతను పెంచి వ్యాధులను నియంత్రించడానికి పశు ఆరోగ్య శిబిరాల ద్వారా పశుసంవర్ధన సేవలను అందుబాటులో తీసుకువచ్చేందుకు నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ అన్నారు. జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి 31వ తేది వరకు జిల్లాలో నిర్వహించనున్న పశు ఆరోగ్య శిబిరాలకు సంబంధించిన వాల్ పోస్టర్ కరపత్రాలను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని ఆయన విడిది కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువుల పోషణకు అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పశువుల ఆరోగ్య పరిరక్షణకు పశు ఉత్పత్తిని పెంచేందుకు వ్యాధులు నివారించడానికి పశుపోషణ ఖర్చు తగ్గించడానికి అనేక చర్యలు తీసుకుంటుందన్నారు. జిల్లాలో 9 ఏరియా పశు ఆసుపత్రులు, 43 డిస్పెన్సరీలు, 41 గ్రామీణ పశు వైద్య కేంద్రాలు, 127 ఆర్‌ఎస్ కెలు ద్వారా పశువుల ఆరోగ్యాన్ని పరిరక్షించడం జరుగుతుందన్నారు. పశు పోషకులకు పశు వైద్యం చేరువ చేయాలనే లక్ష్యంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో ఈ నెల 20 నుండి 31వ తేది వరకు ప్రత్యేక పశు వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఒక పశు వైద్యులు, ఒక పారా పశు వైద్యులు, పశుసంవర్ధక సిబ్బందితో టీంలు ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. మండలానికి రెండు టీంల చొప్పున 36 టీంలు ప్రతి గ్రామంలోను వైద్య శిబిరాన్ని నిర్వహించి గొర్రెలు, మేకలు, లేగ దూడలకు నట్టల మందు ఉచితంగా అందిస్తారన్నారు. పశువుల గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన శాస్త్ర చికిత్సలు చేసేందుకు చర్యలు తీసుకుంటారన్నారు. పశు పోషకులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ఆర్థిక సహాయాలు గురించి వివరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులు డా. ఎం. హనుమంతరావు, సహాయ సంచాలకులు డా. ఎం. వెంకటేశ్వరావు, పశు వైద్యులు డా. బి. మనోజ్ లు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన టీడీపీ నాయకులు

**నందివాడ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పోలుకొండ గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్రహానికి సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ కుమారి,నందివాడ డిసి చైర్మన్ ఏసుబాబు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ఆయన చేసి న సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఉప్పు ల వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ బోయిన నాగ శ్రీనివాసరావు, గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు కురమా శ్రీనివాసరావు, బొర్రా శ్రీనివాసరావు, జువ్వ నపుడి లక్ష్మణరావు, లక్ష్మీపు శ్రీనివాసరావు, మానేపల్లి ఏసు, కత్తుల సత్యనా రాయణ, పేయ్యల జోజి, ఆగొల్లు ఆంజనేయులు,మద్దాల యేసు రాజు, మేదేపల్లి సర్వేశ్వరరావు,మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చి గౌరవించాలి



**కృత్తివెన్ను జనవరి 18 మేజర్ న్యూస్ :** తెలుగు ఖ్యాతిని నలుమూలల వ్యాపింప చేసిన నటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు కు భారతరత్న ఇచ్చి గౌరవిం చాలని మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నినదించారు. శనివారం నందమూరి తారక రామారావు 29 వర్ధంతిని పురస్కరించుకుని మండల వ్యాప్తంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపిం చిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి తీసుకువచ్చిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారకరామారావు అన్నారు. పేదవారి పక్షాన పరిపాలన సాగిం చిన మనసున్న నాయకుడు నందమూరి అని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్



**ఎ.కొండూరు, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, యుగ పురుషుడు స్వర్గీయ తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు అని చీమలపాడు టిడిపి అధ్యక్షుడు బెజవాడ శంకర్ కొనియాడారు. శనివారం ఎ.కొండూరు మండలం చీమలపాడు కొత్తూరు సెంటర్ లో స్వర్గీయ ఎన్ టి రామారావు 29వ వర్ధంతి సందర్భం గా ఎన్టీఆర్ విగ్రహానికి నాయకులు కార్యకర్తలతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ యుగ పురుషుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, తెలుగు వాడి విశ్వరూపం అన్న నందమూరి తారక రామారావు అని కొనియాడారు. వెండి తెరపై రారాజుగా వెలుగొందటమే కాక, రాజకీయాల్లో మహా నాయకుడిగా రాణించారన్నారు. తెలుగుజాతి ఆత్మగౌరవం, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం అనే సిద్ధాంతాలపై తెలుగుదేశం పార్టీ నిర్మితమైందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళని అన్న ఎన్టీఆర్ నినాదించారని అన్నారు. పేదల అభ్యున్నతి కోసం పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఎన్టీఆర్ కే దక్కిందన్నారు. అనంతరం పేదలకు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ కార్యదర్శి జంగా కిషోర్, కొండెపాటి సుబ్బారావు, అన్నె వెంకట రవికుమార్, న్యాయం పల్లి రామకృష్ణ, జంగా లెనిన్, పంబా గిరిబాబు, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, షేక్ కరిముల్లా, సూరిశెట్టి సుబ్బారావు, షేక్ ఆదం షరీఫ్, బెజవాడ ఆదిశేషు, మేకల రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహామనిషి ఎన్టీఆర్

## ఎంతో రాజకీయ, సినీ ప్రముఖులకు ఆయనే స్ఫూర్తి...

## ఆయన జీవితం అందరికి ఆదర్శం

## ఎంపీ కేశినేని శివనాథ్

## సబ్ వే మంజూరుకు ఎంపీ హామీ



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, విశ్వ విఖ్యాత నట శార్వాభౌమ, పద్మశ్రీ డాక్టర్ నందమూరి తారకరామారావు 29వ వర్ధంతి సందర్భంగా పలు సేవాకార్యక్రమాలలను 17, 18వ డివిజన్ లలో విస్తృతంగా చేపట్టారు. కార్యక్రమాల్లో భాగంగా కొప్పోలు వేణుబాబు చౌదరి, కొప్పోలు శ్రీనివాసచౌదరి సోదరులు ఎన్టీఆర్ విగ్రహాలను తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు విచ్చేసి, విగ్రహా ఆవిష్కరణలు చేశారు. విగ్రహావిష్కరణ అనంతరం ఎంపీ ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ అంటేనే ఒక శిఖరమని, ఎంతో మంది యువకులను, విద్యావంతులను రాజకీయాల్లోకి వచ్చి రాణించేలా ఆయన కృషి చేశారన్నారు. మహిళలకు రిజర్వేషన్ దగ్గర నుంచి వారికి ఆస్తిలో కూడా వాటా ఇచ్చేలా ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకుని, వాటిని దిగ్విజయంగా పూర్తి కూడా చేశారన్నారు. ఆయన వర్ధంతి సందర్భంగా టీడీపీ నేతలు రాష్ట్ర మంతటా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ పేదవారిని అక్కున చేర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు మాట్లాడుతూ విగ్రహ ఏర్పాటుతో పాటు 3000 మందికి అన్నదానం చేయండి చాలా గొప్పవిషయమన్నారు. టీడీపీ నాయకులు, కార్యకర్తలంటే ప్రతి ఒక్కరు క్రమశిక్షణతో మెలుగుతూ అందరికి ఆదర్శంగా నిలబడాలన్నారు.

**సబ్ వే మంజూరుకు ఎంపీ హామీ**

విగ్రహా ఆవిష్కరణకు విచ్చేసిన ఎంపీ చిన్నితో స్థానిక టీడీపీ నేతలు సబ్ వే ఏర్పాటు చేయాలని, ఎన్నో ఏళ్లుగా స్థానిక ప్రజల సబ్ వే లేక ఇబ్బందులు పడుతున్నట్లుగా తెలియజేశారు. స్పందించిన ఎంపీ వారందరి ముందే వెంటనే టెండర్ కు పిలిచి, త్వరితగతిన సబ్ వే నిర్మిస్తామని, కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని, ఏ ఒక్కరు ఇబ్బందులు పడే పరిస్థితి రానియ్యమని ఎంపీ హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎంపీ, ఎమ్మెల్యేలతో పాటు టీడీపీ నాయకులు బొప్పన భవకుమార్, చెన్నుపాటి ఉషారాణి, 15వ డివిజన్ జనసేన అధ్యక్షులు గాదిరెడ్డి అమ్ములు, 16వ డివిజన్ టీడీపీ యువనాయకులు కొడాలి సోమేశ్వరరావు, 17, 18వ డివిజన్ల టీడీపీ అధ్యక్షులు రాయ రంగమ్మ, వేముల దుర్గారావు, టీడీపీ నాయకులు మునిపోలిపల్లి, భద్ర, పల్లా సాగర్, అశోక్, మొకర ఆదిబాబు పగడాల వెంకటేశ్వరరెడ్డి, గార్లపాటి అశోక్, పగడాల చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత - మీ జీవితానికి రక్ష - శ్రద్ధ వహించండి

**నందిగామ, జనవరి 18, మేజర్ న్యూస్:** జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల సంధర్భంగా శని వారం న ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం, నందిగామలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, స్వర, కె.యం.ఆర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య,కంటి శిబిరాన్ని నిర్వహించామని ఆర్డీవో యం.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో యం.పద్మావతి మాట్లాడుతూ డ్రైవరులు ప్రతి ఆరు నెలలకు ఒకసారి కంటి చూపు, బిపి, షుగర్ పరీక్షలు చేయించుకొని తదనుగుణముగా జాగ్రత్తలు తీసుకొన్నట్లైతే ప్రమాదాలు జరగవు అని తెలిపారు. సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె జయ చంద్ర మాట్లాడుతూ ఓవర్ స్పీడ్ గా వాహనాలను నడపకూడదని, డ్రైవరు లు యూనీఫార్మ్ లో ఉండవలెను అని, వాహనాలకు సంబందించిన పత్రాలు ఫోర్స్ లో ఉంచుకొనవలెను అని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలియచేసారు. డాక్టర్ మహేష్ మాట్లాడుతూ రహదారి పై ప్రమాదము జరిగినప్పుడు, ప్రమాద బాదితులను రక్షించడము లో మొదటి 60 నిమిషాలు ప్రమాద తీవ్రతను తగ్గించడానికి, మరణాలు తగ్గించడానికి చాలా కీలకమైనవి అని, ప్రమాదము జరిగిన వెంటనే ఆ ప్రాంతము లో సంచరిస్తున్న వారు ఎవరైనా బాదితులకు సహాయము చేసి హాస్పిటల్ కు తీసుకెళ్లినట్లయితే వారిని గుడ్ సమారిటన్ గా గుర్తించి, సహాయము చేసిన వ్యక్తులకు



గౌరవ సూచకంగా రూ.5000ల పారితోషికము జిల్లా కలెక్టర్ వారి చేతుల మీదుగా ఇవ్వబడునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ యం.పద్మావతి, సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కె జయ చంద్ర, పరిపాలన అధికారి బి ఎస్ కే ప్రభాకర లింగం, ప్రభుత్వ ఏరియా వైద్యశాల డాక్టర్ మౌనీష్, కంటి వైద్య నిపుణులు డాక్టర్ యం. శేషుకుమారి, స్వర, కె.యం.ఆర్ హాస్పిటల్ డాక్టర్లు అరవింద్ సూర్య, మహేష్, హాస్పిటల్ సిబ్బంది, అన్నపూర్ణ డ్రైవింగ్ స్కూల్ విధ్యార్థులు, బోస్ డ్రైవింగ్ స్కూల్ విధ్యార్థులు, ఆర్డిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పశుపోషకులు ఆర్థికంగా ఎదిగేందుకే గోకులం పథకం



## ఎమ్మెల్యే కుమార్ రాజా



**పామర్రు జనవరి 18 మేజర్ న్యూస్ :** పశుపోషకులు ముఖ్యంగా మహిళలు ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం గోకులం పథకాన్ని ప్రారంభించినట్లు పామర్రు శాసనసభ్యుడు వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. పామర్రు మండల పరిధిలోని రాపర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుమార్ రాజా మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం రైతులను, పశుపోషకులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఈ పథకాన్ని రూపొందించినట్లు చెప్పారు. దీనిలో భాగంగా పాడిపశువులను పెంచి పోషించే రైతులు తమ ప్రభుత్వం అందించే సబ్సిడీ ద్వారా షెడ్ లను ఏర్పాటు చేసుకొని మేలైన పశుసంపదను వృద్ధి చేయాలని, తద్వారా ఆర్థికంగా నిలబడాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు రాష్ట్ర సమగ్రతాభివృద్ధికి నిత్యం కృషి చేస్తున్నారని, గ్రామ సీమల అభివృద్ధికి పాటుపడుతున్నారని త్వరలోనే గ్రామాల రూపురేఖలు మారనున్నాయని పేర్కొన్నారు. ముందుగా ఆయన గ్రామంలో రైతు కె. హేమప్రకాష్ రూ. 2.30 లక్షల వ్యయంతో నిర్మించిన గోకులం షెడ్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, ఏపీవో సురేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సలీం, జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్, కృష్ణ డెల్టా ప్రాజెక్ట్ కమిటీ ఉపాధ్యక్షుడు వల్లూరుపల్లి గణేష్, స్థానిక ఎంపీటీసీ సభ్యుడు కూనపరెడ్డి సుబ్బారావు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్ చంద్ర, చాట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమానికి అభివృద్ధికి మారుపేరు అన్న ఎన్టీఆర్

## గుమ్మడిదూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలాజీ



**పెనుగంచిప్రోలు, మేజర్ న్యూస్ :** టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు 29వ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను గుమ్మడిదూరు, వెల్దుర్తిపాడు గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బాలాజీ మాట్లాడుతూ పేదల సంక్షేమానికి అభివృద్ధికి మారుపేరు అన్న ఎన్టీఆర్ అని తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య, సీనియర్ నాయకులు చింతల సీతారామయ్య సారధ్యంలో, రాష్ట్రం అలాగే మన నియోజకవర్గం మన గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు. కక్షల కార్పన్యాలు లేకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమం అందించడం తెలుగుదేశం పార్టీ లక్ష్యం అని నేను తెలియజేశారు. పార్టీ నాయకులు పొందూరు నాగేశ్వరావు, పొన్నం కృష్ణారావు, పొందూరు శ్రీనివాసరావు, బండి నాగేశ్వరావు, రాచాల ఆంజనేయులు, మేక లక్ష్మణరాజు ముచ్చు రాంబాబు తదితర నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పలు కుటుంబాలు టీడీపీలో చేరిక



కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమం, అభివృద్ధిని మెచ్చి వెల్దుర్తి పాడు లోని కొన్ని కుటుంబాలు గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పొన్నం బాలాజీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈసందర్భంగా గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పొన్నం బాలాజీ మాట్లాడుతూ పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి సాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం పట్ల ప్రజల్లో ఆదరాభిమానాలు, కృతజ్ఞతభావాలు కనిపిస్తున్నాయన్నారు.

## స్వర్గీయ ఎన్టీఆర్‌కు ఘనంగా నివాళులర్పించిన మంత్రి కొల్లు రవీంద్ర





**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి కూటమి నాయకులతో కలిసి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా జడ్పీ ఆవరణలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ కమిషనర్ బాపిరాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గోపు సత్యనారాయణ, కార్పొరేటర్లు, వివిధ వార్డుల ఇన్చార్జులు, స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999